మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 10 సెప్టెంబరు 2024 పేజీలు 8

# త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

## - పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలి - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గంలో గల గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. సోమవారం మిషన్ భగీరథ సబ్ డివిజన్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించి గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. త్రాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజ్ కాకుండా జాగ్రత్తలు వహించాలని లీకేజ్ అయిన వెంటనే అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# పెద్దమందడిలో గాడి తప్పిన విద్యాశాఖ..?

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలో విద్యా శాఖ పని తీరు పూర్తిగా గాడి తప్పింది. కొన్ని తండాలు, మారుమూల పంచాయతీల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం లేదనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఈనెల 6వ తేదీన పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ క్రీడలు మొక్కుబడిగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులకు, మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఉదయం ప్రారంభించి, మధ్యాహ్నానానికి పూర్తి అయినట్లు ప్రకటించారు. కేవలం కొన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులను మాత్రమే పిలిచి మమ అనిపించారు. గతంలో ఎప్పుడు ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించినా మాజీ ప్రజాప్రతినిధులను, ప్రస్తుత పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను మండల స్థాయి అధికారులను క్రీడలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఆహ్వానించేవారు. కేవలం గంటల వ్యవధిలో స్కూల్ గేమ్స్‌ను పూర్తి అయినట్లు ప్రకటించడం విశేషం. ఇదిలా ఉంటే గతంలో బలిజపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న జయశంకర్‌కు పెద్దమందడి ఇంచార్జీ ఎంఈవో బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికీ కూడా ఆయనే ఇంచార్జీ ఎంఈవోగా ఉన్నప్పటికీ పక్క మండలమైనా సోలీపూర్ జిల్లా పరిషత్

2లో

- మొక్కుబడిగా ఎస్‌జీఎఫ్ క్రీడలు
- విద్యా ప్రమాణాలు... ఉపాధ్యాయుల హాజరును పట్టించుకోని క్లస్టర్ హెచ్‌ఎంలు
- అస్తవ్యస్థంగా మధ్యాహ్న భోజనం తీరు
- రెండు పోస్టులు ఉన్న చోట వంతుల వారీగా పాఠశాలలకు డుమ్మాలు కొడుతున్న పంతుళ్లు
- ఇంకా పూర్తి కానీ అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు
- ఇంచార్జీ ఎంఈవో పక్క మండలానికి బదిలీ కావడంతో డోలాయమానంలో పాఠశాలల పర్యవేక్షణ
- చాలా చోట్ల ప్రార్థన సమయానికి పాఠశాలకు వెళ్లని పంతుళ్లు



# బిజెపిలో సభ్యత్వాలు పెరగాలి

## - వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలి - ఎంపీ డీకే అరుణ



**మహబుబ్‌నగర్ మేజర్ న్యూస్:** సోమవారం మహబూబ్ నగర్ లో పార్టీ జిల్లా స్థాయి మెంబర్ షీప్ డ్రైవ్ ను బిజెపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చింతల రామ్ చెంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలు బిజెపి జిల్లా కార్యాలయంలో ప్రారంభించారు. పలువురు కార్యకర్తలకు డిజిటల్ సభ్యత్వాల నమోదు ప్రక్రియ చేపట్టి సభ్యత్వ పత్రాలను అందజేశారు. ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ సభ్యత్వాలు పెంచడంలో ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో బీజేపీ బలపడాలి వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే చింతల రామ్ చంద్రా రెడ్డి తో కలిసి మెంబర్షిప్ డ్రైవ్ ప్రారంభించారు. మెంబెర్ షీప్ డ్రైవ్ లో విధి విధానాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. గతంలో కంటే రెట్టింపుగా సభ్యత్వలు పెరగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఉద్యోగులను బీజేపీ లో చేర్పించాలన్నారు.ప్రతి కార్యకర్త కష్టపడి పని చేసి సభ్యత్వల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపే బిజెపిని మరింత బలపర్చాలన్నారు. ప్రతి ఒక్కరూ యువత, ఉద్యోగులను కలవాలి, మెంబర్షీప్ చేయించాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి సభ్యత్వలు పెంచాలన్నారు. ఒక యుద్ధంలా ఈ మెంబెర్ షీప్ డ్రైవ్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊర చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేయాలి

## - జిల్లా కలెక్టర్ విజయేందర బోయి



**మహబూబ్‌నగర్ (భూత్పూర్)మేజర్‌న్యూస్:** భూత్పూర్ ఊర చెరువు స్లూయిస్ వద్ద దెబ్బ తిన్న చెరువు కట్టకు తక్షణమే మరమ్మతులు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె భూత్పూర్ ఊర చెరువును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవలి భారీ వర్షాల వల్ల భూత్పూర్ ఊర చెరువు స్లూయిస్ రంధ్రాల వద్ద కట్ట దెబ్బతిని నీరు వృధాగా వెళ్తుండగా ఇంజనీరింగ్ అధికారులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆమె తక్షణమే స్పందించి ఉర చెరువును సందర్శించారు. స్లూయిస్ వద్ద ఏర్పడిన రంధ్రా లకు వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, ఇందుకుగాను తక్షణమే అంచనాలు తయారు చేసి పంపించాలని ఇరిగేషన్ ఇంజనీర్లను ఆదేశించారు. తహసిల్దార్ రాజు, ఎంపీడీవో ప్రభాకర్ రావు, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ దయానంద్,డి ఈ అబూ సిద్ధికి, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ ఉన్నారు.

# దళితుల భూమి లాగేసుకున్నారు

## - లక్ష్మారెడ్డి చేసిన అక్రమాలన్నింటికీ ఆధారాలున్నాయి
## - నీలాంటి వారు కాంగ్రెస్ పార్టీలోకి రావొద్దు
## - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, ఆయన బంధువులు కలిసి అక్రమంగా భూకబ్జాలకు పాల్పడి దళితుల భూములను లాగేసుకున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జడ్చర్ల లోని సర్వే నెంబర్.149లోని భూములతో పాటుగా అక్కడే ఉన్న ఆర్ అండ్‌బి రోడ్డుకు చెందిన 22 గుంటల భూమిని కూడా అక్రమంగా తమ పేరిట రిజిష్టర్ చేసుకున్నారని అన్నారు. జడ్చర్లలోని చంద్ర గార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కబ్జాలకు సంబంధించిన అధికారిక ఆధారాలను ఆయన మీడియా ప్రతినిధులకు అందించారు.



●జడ్చర్ల ప్రభుత్వాసుపత్రి నిర్మించిన సర్వే నెంబర్ 149లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు, బంధువులు కబ్జాలకు పాల్పడ్డారని గతంలో అనిరుధ్ రెడ్డి ఆరోపించగా, ఆయన చేసిన ఆరోపణలను నిరూపించాలని లక్ష్మారెడ్డి సవాల్ చేసిన విషయం విధితమే. ఈ సవాల్‌కు స్పందించిన అనిరుధ్ రెడ్డి మీడియా సమావేశంలో లక్ష్మారెడ్డి వర్గీయుల భూ ఆక్రమణలకు సంబంధించిన అధికారిక ఆధారపత్రాలను ప్రదర్శించారు. సర్వే నెంబర్ 149 లో 7.33 ఎకరాల భూమి ఉండగా అందులో 3 ఎకరాల భూమిని 1988 లో మత్స్యేంద్రనాథ్ అనే మాజీ మిలటరీ ఉద్యోగికి పట్టాగా ఇచ్చారని చెప్పారు. ఈ 3 ఎకరాల్లో 22 గుంటల భూమి కల్వకుర్తి రోడ్డులో కలిసిందని తెలిపారు. ఈ 22 గుంటలు పోను మిగిలిన 3 ఎకరాల భూమిని మాత్రమే మత్స్యేంద్రనాథ్ నుంచి కొనుగోలు చేయాల్సి

మిగతా 2లో

# నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట మేజర్ న్యూస్:** నిర్ణీత గడువులోపు టీజీ ఐ పాస్ లో దరఖాస్తులకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేసిన టీజీ ఐ పాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల నెలా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరగా టీజీ ఐపాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్ కలెక్టర్ కు వివరించారు. టీజీ ఐపాస్ కింద 19 పరిశ్రమలు 58 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 45 అనుమతులు మంజూరయ్యాయని, మిగతావి ప్రాసెస్‌లో

మిగతా 2లో

## పెద్దమందడిలో గాడి తప్పిన విద్యాశాఖ..?

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలకు ఆయన జీహెచ్ఎంగా బదిలీ అయ్యారు. దాంతో మండలంలో పాఠశాలల పర్యవేక్షణ కూడా పూర్తిగా గాడి తప్పింది. ఇక పెద్దమందడి, బలిజపల్లి, మద్దిగట్ల జిల్లా పరిషత్ పాఠశాలలు మూడు క్లస్టర్లుగా ఉన్నాయి. ఆ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఆ జిల్లా పరిషత్ పాఠశాల పరిధిలోని క్లస్టర్ పాఠశాలలను పర్యవేక్షించాలి కానీ అలా జరగడం లేదు. క్లస్టర్ జీహెచ్ఎంలు విద్యాప్రమాణాలను పట్టించుకోకపోగా ఉపాధ్యాయుల పనితీరును గాలికి వదిలేయడంతో పాటు ఆకస్మిక తనిఖీలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇక ఆయా గ్రామాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో రెండు ఉపాధ్యాయ పోస్టులు ఉన్న పాఠశాలల్లో అక్కడ పని చేసే ఉపాధ్యాయులు వంతుల వారీగా సెలవులు పెట్టుకుంటూ మరుసటి రోజు హాజరు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి ఆయా పాఠశాలలకు నిధులు మంజూరు చేసింది. విద్యా సంవత్సరం హాఫ్ ఇయర్లీ పూర్తి కావచ్చినా ఇంకా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతుల పనులు పూర్తి కావడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండలంలోని మరికొన్ని పాఠశాలల్లో చాలా చోట్ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కూడా ప్రార్థన సమయానికి పాఠశాలలకు హాజరు కావడం లేదని కూడా ఆయా గ్రామాల్లోని యువత వాపోతున్నారు.

## నిర్ణీత గడువులోపు అనుమతులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని జీ.ఎం. తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, పి హెచ్ సి లకు చెందిన 79 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీవో మేఘా గాంధీ, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ. డీ. ఖలీల్, ఎస్టీ కార్పొరేషన్ అధికారి కన్యాకుమారి, లీడ్ బ్యాంకు మేనేజర్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి బుధవారానికి వాయిదా

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ మహాత్మా బాపు రావు పూలే ప్రజా భవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఈ మార్పును అనుసరించి అర్జీదారులు బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన జిల్లా ప్రజలకు తెలియజేశారు.

## 27న దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ
## - కరపత్రం విడుదల చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఈనెల 27న హైదరాబాద్లో నిర్వహించే దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర చైతన్య సభ పోస్టర్ను జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాషాపోగు జాన్ , రాష్ట్ర జెనరల్ సెక్రటరీ అంకుర్ డేవిడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, కడమంచి చెన్నయ్య అధ్యక్షతన రవీంద్రభారతి లో జరిగే సభ కు హాజరు కావాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ని వారు ఈ సందర్భంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,శివకుమార్ బద్మీ , నిత్యానందం ,మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజావాణికి 194 ఫిర్యాదులు
## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లతో జిల్లా కలెక్టర్ కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ రోజు మొత్తం 194 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటం పై నిర్లక్ష్యం వహించారాదని, ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమి లాగేసుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా లక్ష్మారెడ్డి బంధువులు రోడ్డు కోసం ప్రభుత్వం తీసుకున్న 22 గుంటల భూమిని కూడా కలుపుకుని అక్రమంగా రిజిష్టర్ చేసుకున్నారని వివరించారు. సర్వే నెంబర్ 149 లో మిగిలిన భూమిలో ప్రభుత్వాసుపత్రి కోసం సరెండర్ చేసిన భూమిని కూడా ప్లాట్లుగా చేసి తమ వారి పేరిట రిజిష్టర్ చేసుకున్నారని చెప్పారు. వారి రిజిష్టర్ పత్రాల్లో ఆస్పత్రికి వెళ్లే 33 అడుగుల రోడ్డు ఒకవైపు ఉందని చూపిస్తూ, వాస్తవంలో మాత్రం ఎక్కడా రోడ్డును వదలకుండా మొత్తం భూమికి ప్రహరీ గోడలను నిర్మించుకున్నారని అనిరుధ్ విమర్శించారు. ఇదే సర్వేనెంబర్‌లో దళితులకు కేటాయించిన భూములను కూడా ఎలాంటి పరిహారం ఇవ్వకుండా లక్ష్మారెడ్డి లాగేసుకున్నారని ఆరోపించారు. దీనికి సంబంధించిన బాధితురాలు మాట్లాడుతూ తమకు డబ్బు ఇవ్వకుండా బెదిరించి తమతో బలవంతంగా సంతకాలు చేయించారని ఈ సందర్భంగా మీడియా ముందు రోదించడంతో పాటు తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కాళ్లపై పడడం గమనార్హం . ఇదే సర్వే నెంబర్ లో 1.10 ఎకరాల భూమిని లక్ష్మారెడ్డి మేనల్లుడి ఇంట్లో పని చేసే శివయ్య అనే వ్యక్తి పేరిట రికార్డుల్లోకి ఎక్కించారని ఆరోపిస్తూ, దానికి సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు. తన బంధువులు, అనుచరుల భూములకు విలువ రావాలనే ఉద్దేశ్యంతోనే లక్ష్మారెడ్డి ఎత్తుమీద తన వారితో కబ్జా చేయించిన భూములను పెట్టుకొని ప్రభుత్వాసుపత్రిని మాత్రం వినాయకులను నిమజ్జనం చేసే లోతట్టు ప్రాంతంలో నిర్మించారని అనిరుధ్ దుయ్యబట్టారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు కూడా తీసుకోలేదని వివరించారు. ఈ సమావేశానికి హాజరైన ఇరిగేషన్ శాఖ ఇఇ కృష్ణ మోహన్ సైతం మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పిన మాట వాస్తవమేనని ధృవీకరించారు. ప్రభుత్వం రోడ్డు కోసం తీసుకున్న 22 గుంటల భూమిని అక్రమంగా రిజిష్టర్ చేసుకున్న లక్ష్మారెడ్డి ఇప్పుడు తామేదో దాన కర్ణుడిలాగా ప్రభుత్వాసుపత్రి కోసం తమ సొంత భూమి ఇస్తామంటూ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ భూ కబ్జాలను నిరూపిస్తే తాను ముక్కును నేలకు రాసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరుతానని లక్ష్మారెడ్డి సవాల్ చేసారని, ఆయన సవాల్ కు ప్రతి సవాల్ గానే తాను లక్ష్మారెడ్డి భూకబ్జాలకు చెందిన ఆధారాలను మీడియా ప్రతినిధుల ముందు పెడుతున్నానని చెప్పారు. అయితే తాను చేసిన ఆరోపణలను తాను నిరూపించినప్పటికీ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాకూడదని అన్నారు. లక్ష్మారెడ్డి కూడా కాంగ్రెస్ లోకి వచ్చి తనతో పాటు పని చేస్తే తాను కూడా ఆయన లాగే భూ కబ్జాలు చేస్తానని ప్రజలు భావించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. కాగా తాను ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రి భూములకు చెందిన సర్వే నెంబర్ 149 గురించి మాత్రమే మాట్లాడానని, భవిష్యత్ లో లక్ష్మారెడ్డి ఆయన అనుచరులు చేసిన అన్ని అక్రమాలను బయటపెడతానని అనిరుధ్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెగిపోయిన చెరువు అలుగును పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడపత్రి గ్రామ శివారులోని లక్ష్మీ సముద్రం చెరువు పాత అలుగు ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి సోమవారం పరిశీలించారు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్ష్మీ సముద్రం చెరువు పాత అలుగు తెగిపోవడంతో చెరువులో ఉన్న నీరంతా వృధాగా వెళ్లిపోయింది దీంతో చిన్నారెడ్డి దృష్టికి రావడంతో ఆయన స్పందించి రైతులకు ఎలాంటి నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు ఇస్తూ రైతులకు ఇలాంటి నష్టం జరగకుండా పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు ఇరిగేషన్ అధికారులు తక్షణ సహాయం కింద తెగిపోయిన చెరువు అలుగును మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు ఏడాది వర్షాలు ఎక్కువగా రావడంతో చెరువులు కుంటలు నిండిపోయాయని అన్నారు. చిన్నారెడ్డి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల చెన్నయ్య మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ వార్డ్ మెంబర్ ఎలీషా రైతులు బుడ్డయ్య చింతల వెంకటయ్య అడివయ్య తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని మట్టి తరలిస్తున్న టిప్పర్‌లపై కేసు నమోదు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట పోలీస్ స్టేషన్ పరిధిలో కొండారెడ్డిపల్లి శివారులో యున్న సర్వేనెంబర్ 104 నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్లను నారాయణపేట, దామరగిద్ద రూట్ లో జి. అమరేందర్ కృష్ణ నారాయణపేట తాసిల్దారు టిప్పర్ లను పట్టుకొని తనిఖీ చేయగా అట్టి ఎర్ర మట్టికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేనందున వాహనాలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు నిమిత్తం పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడం జరిగిందని 1) %టూ 07 ఖు 7255 2) ఖూ 50 దీ 2330 3) యా 07 ఖూ% 0239 నంబర్ గల మూడు టిప్పర్ల ను విచారణ అనంతరం యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు గారు తెలిపారు.

## దివ్యాంగులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**నర్వ మేజర్‌న్యూస్:** దివ్యాంగులు ఉచిత వైద్య శిబిరాలనుసద్వినియోగం చేసుకుని, అవసరమైన ఉపకరణాలను పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలింకో సహకారంతో మక్తల్ నియోజకవర్గంలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ఎంపిక శిబిరాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్, ఎమ్మెల్యే శిబిరానికి వచ్చిన దివ్యాంగుల వద్దకే నేరుగా వెళ్ళి వారు ఎలాంటి వికలత్వంతో బాధపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజులపాటు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటగా మక్తల్ నియోజకవర్గంలోని నర్వలో, రెండవ శిబిరం కోస్గిలో, మూడవ శిబిరాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని దివ్యాంగులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉచితంగా పరికరాలను పొందాలని తెలిపారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నిర్మాణానికి గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐదెకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేశారని, గురుకుల, కస్తూర్బా పాఠశాలల నిర్మాణానికి అవసరమైన మరో 7 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని ఆమె చెప్పారు. నీతి అయోగ్‌లో నర్వ మండలం ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నర్వ మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, క్రీడా మైదానం నిర్మించే ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారని, నర్వ మండలం చాలా వెనుకబడి ఉందని, వ్యవసాయ ఆధారిత మండల%శీ% ఇదని, వర్షానికి నష్టపోయిన ప్రజలు, రైతులందరినీ ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను కోరారు. కూలిన ఇండ్ల స్థానంలో బాధితులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల రాజ్యాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ దివ్యాంగులు ఉన్నారని, సదరంలో కొందరు అనర్హులకు దివ్యాంగుల ధ్రువపత్రాలను జారీ చేస్తున్నారని కలెక్టర్, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనివల్ల అసలైన దివ్యాంగులకు న్యాయం జరగడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ జయ, పి ఆర్ ఈ ఈ, మండల ప్రత్యేక అధికారి హీర్యానాయక్, నర్వ తహాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో గణనాథునికి పూజలు : ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో మరియు ఎన్టీఆర్ స్టేడియం పక్కనగల మార్కండేయ ఆలయంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలను ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండే విధంగా ఆశీర్వదించాలని గణనాథుని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను మరియు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులను పద్మశాలి సంఘం సభ్యులు మరియు మహిళా సంఘం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.

## నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షులుగా రమేష్ యాదవ్



**పదర, మేజర్‌న్యూస్,** మండలకేంద్రంలో సోమవారం నాడు దేవి నవరాత్రి ఉత్సవాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా రమేష్ యాదవ్ ఎనిమిదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు, ప్రధాన కార్యదర్శిగా సతీష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మహేష్, నరేష్, కోశాధికారి కిట్టు యాదవ్, సలహాదారులుగా మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పదర మండల అధ్యక్షులు రామలింగయ్య, యాదవ్ మాజీ ఎంపిటిసి ముత్యాలు యాదవ్, బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, పెద్దిరాజు యాదవ్, అజయ్, మాజీ సర్పంచ్ శ్రీను, వెంకటయ్య, ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ యాదవ్ ను కార్యవర్గం ఘనంగా సన్మానించింది.

## వికలాంగులకి అంతోదయ కార్డ్స్ ఇందిరమ్మ ఇండ్లు బ్యాక్లాగ్ పోస్టులు మంజూరు చేయాలని కలెక్టర్కు వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** వికలాంగులకు అంత్యోదయ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మరియు బ్యాగ్‌లాగ్ పోస్టులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం వికలాంగుల జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ నాయక్ వికలాంగులతో కలిసి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో గత ప్రభుత్వములో వికలాంగుల భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది కానీ డబ్బులు సరిపోలేదని సగం పని ఆగిపోయిందని, మిగతా పని కంప్లీట్ చేయడం కోసం 20 లక్షలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ నాయక్, ఉమ్మడి ప్రధాన కార్యదర్శి కావాలి వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, బల్మూరు మండల అధ్యక్షులు. రామస్వామి. అచ్చంపేట మండల అధ్యక్షులు మల్లేష్ వంగూర్ మండల అధ్యక్షుడు. రాజు. నాయకులు. ఎండి మునీర్. సాయిరాం. మురళి. శంకర్. సైదులు. వీరయ్య. ఇసాక్. జైపాల్. భగవాన్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరి రమేష్ బాబుకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త వారోత్సవాల ముగింపు ను పురస్కరించుకొని సోమవారం కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు నివాసంలో ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి పెన్నును బహుకరించారు, ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవలో వాసవి క్లబ్స్ పాత్ర అమూల్యమైనదన్నారు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిన సంస్థ వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ అని ఆయన కొనియాడారు, మునుముందు మరెన్నో సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు శివ జగదీశ్వర్, ఇరివెంటి రమేష్, కల్మిచర్ల గోపాల్, క్లబ్ అధ్యక్షుడు చిదిరె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, జోన్ చైర్మన్ కూన సంతోష్, పూర్వాధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ఉపాధ్యక్షులు కొండూరు కృష్ణయ్య, నరసింహులు గుప్తా ఉన్నారు.

# పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీఓ దమయంతి



**లింగాల మేజర్ న్యూస్:** పోషకాహారం తీసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. సోమవారం మండల పరిధి లోని జినుగుపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. గర్భిణీలు బాలింతలు, మూడు నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులు తప్పక పోషకాహారం తీసుకోవా లని సూచించారు.అంగన్వాడీ లలో పిల్లల ఎత్తు, బరువును గుర్తిస్తున్నట్లు తెలిపారు. పోషకాహారలోపం కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరు స్తున్నట్లు వెల్లడించారు.పిల్లల ఎదుగుదలపై వారి తల్లిదండ్రులకు అవగాహన ఉండాలన్నారు. గర్భిణులు, బాలింతలు, రక్త హీనతతో బాధపడుతున్న వారు పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కాలానుగుణంగా తక్కువ ధరలకు లభించే పండ్లను అధికంగా తీసుకోవాలన్నారు. జామ, బొప్పాయి, ఆకు కూరలు, వేరుసెనగ, పల్లిపట్టీలు, నువ్వుల పట్టీలను తీసుకోవాలి. ఇళ్లలో దొరికే ఉసిరి,నిమ్మ, పళ్ల రసాలను తీసుకుంటే ఎక్కువగా సి విటమిన్ అందుతుందన్నారు. నిత్యం ఇళ్లలో ఉపయోగించే శనగలు, పెసర్లను మొలకల రూపంలో తీసుకుంటే బాగుంటుందన్నారు. రోజుకో గుడ్డు తీసుకోవాలన్నారు. రాగులతో తయారు చేసే అంబలి, జొన్న రొట్టెలు ఎంతో బలాన్ని ఇస్తాయన్నారు. పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు,పప్పు ధాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాలనుగుణంగా వచ్చే వ్యాధులపై కస్తూరిబా గాంధీ విద్యార్థులకు అవగాహన

### - జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాస్





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండుటకు వ్యక్తిగత పరి శుభ్రతతో పాటు పరిసరాల పరి శుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటదాస్ అన్నారు. సోమవారం తెలకపల్లి మండల పరిధిలో రాకొండ గ్రామంలో కస్తూరిబా గాంధీ విద్యాలయం ఆవరణలో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు,వ్యక్తిగత పరి శుభ్రత పాటింపు పై ప్రత్యేక అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి చేతుల్లో భాగంగా ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యా ప్రాప్తి చెందుతుందని అన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు సోకే చిరు వ్యాధులు,వాటి నివారణకు తీసుకునే ఆరోగ్య చర్యలు వివరించారు. గ్రామాలలో నిల్వ నీటిలో పెరిగే నేటి పురుగులు రేపటి దోమలని, దోమల పుట్టుక నుండి చివరివరకు పెరుగుదలను వివరించారు. దోమకాటు తో సోకే డెంగ్యూ,చికున్ గునియా,బోదకాలు, మెదడువాపు వ్యాధులపై అవగాహన కల్పించారు, కలుశిత నీరు తాగడం వల్ల టైఫాయిడ్ , వాంతులు, విరేచనాలు ఏర్పడతాయని ప్రతి విద్యార్థి ఆరోగ్య విషయంలో అవగాహన పెంచుకొని ఇంటికి వెళ్ళినప్పుడు గ్రామాలలో జాగ్రత్తలు సూచించాలని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేశారు.భోజనానికి వాడుతున్న వస్తువులను, ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్ శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ ,హెల్త్ అసిస్టెంట్ రవీందర్రావు, కే.జీ. బి.వి.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

### - విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల ధర్నా



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** పాల బిల్లులు వెంటనే చెల్లించాలని విజయ డైరీ ఫాల ఉత్పత్తిదారులు డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై వివిధ గ్రామాలకు చెందిన విజయ డైరీ పాల సేకరణ కేంద్రం నిర్వాహకులు పాడి రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పాల బిల్లులు సరిగా రావడం లేదన్నారు రెండు నెలలు 15 రోజులు ఐదు బిల్లు రావాల్సి ఉందని చెప్పారు ఆర్థిక ఇబ్బందులతో పశు వులకు కూడా దానా పెట్టలేకపోతున్నామని ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు పాల బిల్లులు వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ రాజు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ సుదర్శన్ నాయకులు నారాయణరెడ్డి తిరుపతి రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ పాడి రైతులు జంగయ్య జగన్ గౌడ్ మోహన్ కృష్ణారెడ్డి బంగారు ఆయా గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావు పూలే బాలిక గురుకులానికి పర్మినెంట్ బిల్డింగ్‌ని విడుదల చేయాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రవేట్ భవనం సిఎల్ఆర్ కాలేజీలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలను నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ నాయకులు తనిఖీ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా స్వేరోస్ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ 2019 నుంచి ఇప్పటివరకు సొంత భవనం లేక మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తినడానికి డైనింగ్ హాల్స్ సరిగ్గా లేక, చదువుకోవడానికి తరగతి గదులు సరిగా లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు, తక్షణమే ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల మహిళా కళాశాలకి సొంత భవనాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా స్వేరోస్ జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్,కొమ్ము రాకేష్, తిల్లాపురం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ వేడుకలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** రైతుల అభివృద్ధి కొరకు భారతీయ కిసాన్ సంగ్ ఎంతో కృషి చేస్తుందని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య అన్నారు భారతీయ కిసాన్ సంగ్ వేడుకలను సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కిసాన్ సంగ్ జెండా ఆవిష్కరణ చేసి ఉత్తమ రైతులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాడి పశు వులకు సైతం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు రైతులు పండించే పంటలకు దళారీల అతుకు మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మలిశెట్టి భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ గౌడ్ రైతులు హనుమంత్ రెడ్డి రఘుమారెడ్డి మిద్దె యాదయ్య నవీన్ రెడ్డి వరదాచారి కొండల్రెడ్డి బాలస్వామి సింహారెడ్డి ఆ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద మూడవ రోజు వినాయకునికి పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ అనురాధ దంపతులు వినాయకుని పూజలో పాల్గొన్నారు. అనంతరం పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. జడ్పీటిసి అనురాధ నూతనంగా ఏర్పడిన మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, ప్రధాన కార్యదర్శి వనం గీత, కోశాధికారి గుర్రం హైమావతి మరియు కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ ఈ కార్యక్రమంలో వనం పర్వతాలు, పులిజాల శ్రీనివాసులు, కోట కిషోర్, ధనరాజ్, శకుంతల, గీత, హైమావతి, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, రామనాథం, రఘురాం, చంద్రమోహన్ పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి
## ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బిళ్ళకంటి హరిబాబు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అక్టోబర్ నెలలో నిర్వహించే దసరా ఉత్సవాలలో భాగంగా నిర్వహించే 54వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పట్టణంలోని ఆర్యవైశ్యులు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు వాసా ఈశ్వరయ్య కోరారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కమిటీ అధ్యక్షులుగా బిల్లకంటి హరిబాబును నిర్ణయించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ఉత్తమ కమిటీకి సహాయ సహకారాలు అందించడంతోపాటు పూజలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు ఆలయ కమిటీ తోపాటు అన్ని అనుబంధ సంఘాలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## సకాలంలో వేతనాలు చెల్లించాలి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బంది, పేషంట్ కేర్ వర్కర్స్‌కు సకాలంలో వేతనాలు చెల్లించాలని శానిటేషన్ సూపర్వైజర్ నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్వకుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏజెన్సీ కింద పనిచేస్తున్న 28 మంది వర్కర్స్ సోమవారం విధులు బహిష్కరణ చేసి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ దాదాపుగా 6 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, జీతాలు ఇవ్వాలని అడిగితే విధులనుండి బహిష్కరిస్తామని బెదిరిస్తున్నట్లు తెలిపారు, సకాలంలో జీతాలు వందకు నానా ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ పోషణ కూడా భారమవుతుందన్నారు, ప్రభుత్వ వెంటనే స్పందించి వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో యాదయ్య, సలాం, ప్రభాకర్, శేఖర్, జుబేర్, పవన్, ఇమ్రాన్, మంజుల, తిరుపతమ్మ, రాములమ్మ, సైదమ్మ ఉన్నారు.

## పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి
## - పియు జెఎసి చైర్మన్ బత్తిని రాము



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని ఈనెల 11వ తేదీన జరగవలసిన పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పాలమూరు యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ రాజకుమార్‌ను కలసి వినతి పత్రం ఇచ్చారు. బత్తిని రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్డీ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హత కోసం నిర్వహించే టి ఎస్ సెట్ ను 11వ తేదీ రోజున నిర్వహిస్తున్నారు. అదే రోజు పీజీ రెండో సెమిస్టర్ విద్యార్థులకు పరీక్ష ఉన్నందున ఏకకాలంలో రెండు పరీక్షలకు విద్యార్థులు హాజరు కాలేరని దాని ద్వారా ఉద్యోగ అర్హతకు సంబంధించిన పరీక్షను రాసే అవకాశం కోల్పోతున్నారని కావున యూనివర్సిటీ పరిధిలో జరిగే పరీక్షను వాయిదా వేయాలని ఆయన కోరారు.ఎక్సమ్ కంట్రోల్ సానుకూలంగా స్పందించారని అన్నారు, ఈ కార్యక్రమం లో ఎం ఎస్ యూ ఐ పియు అధ్యక్షుడు సురేందర్, బి ఎస్ ఆఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్, విద్యార్థి నాయకులు కిందిగేరి వెంకట్, అశోక్ రెడ్డి ,రమేష్, బాలకృష్ణ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు చేయూత



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో బి.ఎ తృతీయ సంవత్సరం చదువుతున్న రూతమ్మ కు ప్రవేశ రుసుమును కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా సోమవారం విద్యార్థినికి ఆర్థిక సహాయ నిధిని అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కళాశాలలోని బోధన సిబ్బంది ద్వారా సేకరించిన ఆర్థిక సహాయ నిధిని కళాశాలలోని పేదరికంగా వెనుకబడిన విద్యార్థుల చదువులకై ఖర్చు చేస్తామని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి పి. సుధాకర్ రెడ్డి, పూర్ ఫండ్ కమిటీ కన్వీనర్ డాక్టర్. పి. విజయలక్ష్మి, బోధనేతర సిబ్బంది రాఘవేంద్ర పాల్గొన్నారు.

## పీజీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
## - రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో సోమవారం 8 పరీక్ష కేంద్రాలు గద్వాల్, కొల్లాపూర్, వనపర్తి, షాద్ నగర్, నారాయణ పేట, మహబూబ్ నగర్ లలో పీజీ 3వ సెమిస్టర్ పరీక్షలు మొదలయ్యా యి. పీజీ కాలేజీ పరీక్ష కేంద్రాన్ని రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చెయ్యాలని, బార్ కోడ్ పై వివరాలు సరి చూసుకోవాలని, చూచి రాతకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఇన్విజిలేటర్స్ అండ్ చీఫ్ సూపరిండెంటెంట్స్ సమన్వయం తో పరీక్షలను సజావు గా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలను పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్ డా చంద్రకిరణ్ ,పరిశీలకులు డా నాగం కుమార స్వామి పర్యవీక్షించారు.

## దేవాలయాల నిర్మాణం కోసం విరాళాలు అందజేత



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్లాబాద్ గ్రామపంచాయతీ లోని శ్రీ సీతారామాంజనేయ, శివాలయ దేవాలయం నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కీర్తిశేషులు అయినటువంటి శ్రీధర్ రెడ్డి (మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ )కుమారుడు ఎం వంశీధర్ రెడ్డి 50 వేల రూపాయలు విరాళం ప్రకటించారని మాజీ ఎంపీటీసీ రాజా వర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి విడతలో వంశీధర్ రెడ్డి 20వేల రూపాయలు అందించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా అపర్ణ రాజీవ్ రెడ్డి 20వేల రూపాయలు నిర్మాణానికి విరాళం అందించడం జరిగిందని తెలిపారు. దేవాలయాల నిర్మాణం కోసం విరాళాలు అందించిన వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అల్పపీడన ప్రభావముతో ప్రజలందరు అప్రమత్తంగా ఉండడి : ఎమ్మెల్యే

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమంతంగా ఉండలని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. అత్యవసరము అనుకుంటేనే బయటకు రావలని శితిలావ్యవస్థలో ఉన్న ఇండ్ల లో నివాసము ఉండకూడదు తాత్కాలిక నివాసము కొరకు మీ సమీప బంధువుల ఇండ్లలో ఉండగలరు లేక గ్రామములో ఉన్న కమ్యూనిటీ భవనాల్లో ఉండగలరు అలాగే కరెంట్ పోల్ ను తాకకుండా ఉండాలి ఏమైన డ్యామేజి ఉన్న కరెంట్ పోల్ లు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరని జాగ్రత్తగా ఉండాలన్నారు.

## లింగరెడ్డి పల్లిలో బలరామ జయంతి ఉత్సవాలు



**దామరగిద్ధ మేజర్ న్యూస్:** లింగారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం బలరామ జయంతి సందర్భంగా జండా కార్యక్రమం భారతీయ కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు మోగులప్ప ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది కార్యక్రమంలో గ్రామ రైతులు శివరాం రెడ్డి అశోక్ మహేష్, భీమప్ప తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 12న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్రస్మా సన్మానం



**మహబూబ్‌నగర్‌మేజర్ న్యూస్ :** జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్స్ మరియు 2023-24 వ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 9 జిపి,10 జీపి వచ్చిన విద్యార్థి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అవార్డుల పోస్టర్ను సోమవారం జిల్లాబిజెపి కార్యాలయంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి కె. అరుణ ఆవిష్కరించారు. ఈ నెల 12 న ఉదయం 11 గంటలకు మహబూబ్నగర్ పట్టణంలోని క్రోన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే కార్యక్రమానికి బిజెపిఎంపీ అరుణను అతిథిగా ఆహ్వానించామని ట్రస్మా ప్రభాకర్ తెలిపారు. మహబూబ్నగర్ జిల్లాలో జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల అవార్డులు, విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతిలో ప్రతిభా పురస్కారాలు ఇవ్వడము చాలా మంచి పరిణామం ఇటు ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులకు ఒకే వేదిక పైన అవార్డులను ఇవ్వడం మంచి పరిణామం అని వారు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ స్కూల్ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ ,రామచందర్ జీ, భాను ప్రతాప్ ,అన్సార్ హుస్సేన్ ,మల్లికార్జున్, రాములు పాల్గొన్నారు.

## సురక్షా గణపతికి పూజలు నిర్వహించిన జోగులాంబ ఏడో జోన్ డీ ఐ జీ ఎల్. ఎస్.చౌహన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలీసు సురక్షా వినాయక విగ్రహానికి జోగులాంబ గద్వాల జిల్లా ఏడవ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహన్ సోమవారం పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని కోరారు.తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని వేడుకలు జరుపుతున్నామ్మ న్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమంలో ఎస్పీ డి. జానకి , అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీ సీ ఆర్బీ డీ ఎస్పీ రమణా రెడ్డి,డీ ఎస్పీ సుదర్శన్, ఆర్ ఐ లు,ఆర్ ఎస్సైలు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం కోసం కుంట పరిశీలన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం సోమవారం మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖ అధికారులు కుంటను పరిశీలించారు. నిమజ్జనం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహెద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కమిషనర్ మహమ్మద్ షేక్, మున్సిపల్ ఏఈ షబ్బీర్ అహ్మద్, సీఐ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, వీరబాబు, విద్యుత్ శాఖ ఏఈ శ్రీను నాయక్, పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెల్దండ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సోమవారం సేవలాల్ సేన ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు సేవలాల్ సేన జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ జెండా ఎగరవేశారు. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన సమ స్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ప్రభుత్వం గిరిజన అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్. కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి. గిరిజన నాయకులు గోపాల్ నాయక్ హనుమంతు నాయక్. కార్డు రామ్ వెంకటయ్య ముదిరాజ్ సాజ్జ నాయక్ రమేష్ నాయక్. జయరాం నాయక్. రఘునాయక్. రాహుల్ నాయక్. పుల్లయ్య పాల్గొన్నారు.

## న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి కోర్టు న్యాయవాదులతో సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలపై బార్ అసోసియేషన్ మందిరంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన గణపతికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టాలకు పరిహారం చెల్లించాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తక్షణం అంచనా వేయించి ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని వనపర్తి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతులందరికీ షరతులు లేకుండా తక్షణమే రూ. రెండు లక్షల రుణమాఫీ నిధులు విడుదల చేయాలన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో భారీ వర్షాలకు వరి, పత్తి, కంది ఇతర పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు అపారనష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో సుమారు 500 ఎకరముల పంట పొలాలు నీట మునిగి రైతులకు ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేశాయని పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని రైతులకు పరిహారం చెల్లించాలని విజయరాముల సందర్భంగా కోరారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి




**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూనియర్ కళాశాలలో మహిళలు పిల్లల చట్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. డి.హెచ్. ఏ డబ్ల్యు సభ్యులు అనిత రేణుక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని చదువు ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించాలని బాలవివాహాలు చేసుకోకూడదని బాల కార్మికులు ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రదీప్, బాలరాజ్, సమంతా, రేణుక దేవి, ఉండేరావ్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి జిల్లా కలెక్టర్‌కు వినతి



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కోల్పోయి, నిరాశ్రయులుగా మిగిలిన కొత్తపల్లి మండలనికి చెందిన వికలాంగురాలు మున్నూరు నాగమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డి) ఆధ్వర్యంలో సోమవరము నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా నాయకులు కాశప్ప బస్వరాజు, ఆనంద్, మున్నూరు వెంకటయ్య, దాసరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రజావాణి 11వ తేదీకి వాయిదా

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** హైదరాబాద్ ప్రజా భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి ప్రజావాణి 11కు వాయిదా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం రాష్ట్ర స్థాయి లో హైదరాబాద్, మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11వ తేదీకి వాయిదా వేశారని కలెక్టర్ బాదావత్ సంతోష్ , సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల10న ప్రజాభవన్లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగనున్న నేపథ్యంలో మంగళవారం నిర్వహించాల్సిన ప్రజావాణిని బుధవారానికి మార్చినట్టు ప్రజా పాలన ప్రత్యేక అధికారిణి దివ్య తెలియజేశారని అన్నారు. కావున నాగర్ కర్నూల్ జిల్లా నుండి హైదరాబాద్ వెళ్లి రాష్ట్రస్థాయి ప్రజావాణిలో దరఖాస్తు చేసే జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించాలని కలెక్టర్ కోరారు.

## మానిటరింగ్ అధికారులు పాఠశాలల పర్యవేక్షణ విధిగా నిర్వహించాలి : డిఈఓ రవీందర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సోమవారం మండల విద్యాశాఖ అధికారులకు మండల కాంప్లెక్స్ నోడల్ అధికారులకు మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వారానికి రెండు లేదా మూడు రోజులు పాఠశాలల పర్యవేక్షణ కొరకు కేటాయించాలని అన్నారు. మానిటరింగ్ పక్కాగా నిర్వహించి పాఠశాలలో బోధనా అభ్యసన కృత్యాలు సక్రమంగా జరిగేటట్లు విద్యార్థులందరికీ కనీస అభ్యసన సామర్థ్యాలు ఆశించిన అభ్యసన ఫలితాలు వచ్చేటట్లు కృషి చేయాల్సిన బాధ్యత మానిటరింగ్ అధికారులదే నాని తెలియజేశారు. ఉపాధ్యాయులతో స్నేహ పూర్వక వాతావరణంలో మానిటరింగ్ చేస్తూ సరైన మార్గదర్శనం చేసేలా ఉండాలని సూచించారు. మానిటరింగ్ వివరాలను తెలంగాణ ఎడ్యుకేషనల్ యాప్ లో నమోదు చేయగలరని సూచించినారు .ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఇవ్వాలని సూచించారు. తన విధి నిర్వహణలో ఎలాంటి సెలవులను వాడుకోని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సన్మానం చేస్తామని డీఈవో తెలిపారు. పాఠశాలల పర్యవేక్షణ పాఠశాలలో ప్రార్థన సమయము నుండి ప్రారంభమై పాఠశాల ఆవరణలో కిచెన్ గార్డెన్లు వేస్ట్ మేనేజ్మెంట్ వనమహోత్సవం లాంటి అంశాలతో పాటు తరగతి గదిలో బోధనా అభ్యసన కృత్యాలు కార్యాలయంలోని రికార్డుల తనిఖీ విద్యార్థుల హాజరు వివిధ రకాల పరీక్షల ఫలితాలు ఉపాధ్యాయుల సమీక్ష సమావేశాలు తల్లిదండ్రుల సమావేశాలు అన్నింటిని ఈ చేస్తూ సమగ్రంగా నిర్వహించవలెనని సూచించినారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సి ఎం ఓ బాలు యాదవ్ బైకాని, ఏయంఒ దుంకుడు శ్రీనివాస్ ,రిసోర్స్ పర్సన్ల ,మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అప్పక్‌పల్లి నుండి కోయిలకొండ రెండు వరుసల బీటీ రోడ్డును పూర్తి చేయాలి : సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్




**నారాయణపేట మేజర్ న్యూస్ :** అప్పక్ పల్లి నుండి కోటకొండ మీదగా కోయిలకొండ వరకు రెండు వరుసల బీటీ రోడ్డును పూర్తి చేయాలనీ సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ అప్పక్పల్లి నుండి జిల్లా కేంద్రం నుండి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వెళ్ళే కోయిలకొండ రెండు వరుసల బీటీ రోడ్డును గత ప్రభుత్వం మంజూరీ చేసింది. టెండర్స్ పూర్తయ్యి రోడ్డు పనులు ప్రారంభించారు.దాదాపు 32 కిలోమీటర్స్ అసంపూర్తిగా వేశారు. ఈ రోడ్డును కాంట్రాక్టర్ తన పనిలో భాగంగా పాత రోడ్డు ను ఏడాది క్రితం ధ్వంసం చేశారు. నేటికి రోడ్డు నిర్మాణం చేయలేదు. రోడ్డు గుంతలమయమైంది. దీంతో ఆర్టీసీ అధికారులు ఈ రూట్ లో వెళ్ళే బస్సులను రద్దుచేశారు. జిల్లా కేంద్రానికి ప్రతిరోజు చదువుకోడానికి వందల మంది విద్యార్థులు ఆ రూట్ లో ప్రయాణం చేస్తున్న పరిస్థితి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అధికారులు స్కూల్ బస్సులను కూడా నిలిపివేసిన పరిస్థితి.ప్రయాణీకులు , విద్యార్థులు ఆటోలు ,ద్విచక్ర ,ఇతర వాహనాలు ఆశ్రయించి ప్రయాణాలు కొనసాగిస్తుండగా ప్రయాణం చాలా నరకయాత్రగా మారిన పరిస్థితి ఉన్నది.దీనికి తోడు ఈ మధ్య కాలంలో కురిసన వర్షాలకు రోడ్డుకు ఇరువైపుల కోతకు గురైంది. ప్రయాణం చాలా ఇబ్బందిగా మారింది.ఈ విషయమై అధికారులు ,కాంట్రాక్టర్లు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని వారు అన్నారు. సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ నాయకులు బి. యాదగిరి ,జి.వెంకట రాములు ,ఎస్.సాయికుమార్ , ఏ.నరసింహ ,అంజి గ్రామస్తులు ప్రభాకర్ , దస్తప్ప , శంకర్ నాయక్ , లస్మప్ప , దస్తప్ప పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి చెందాలంటే.. డబల్ ఇంజన్ సర్కారు ఉంటేనే సాధ్యం

### - బిజెపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే సాధ్యం అని అన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే. అరుణ. సోమవారం నర్వ మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని.. మాజీ ఎమ్మెల్సీ, మెంబర్షిప్ డ్రైవ్ స్టేట్ కన్వీనర్ రాంచెందర్ రావ్ తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం పలువురు పార్టీ సీనియర్ నాయకులకు డిజిటల్ సభ్యత్వాలను అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డీకే అరుణ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల మాదిరిగా ఎన్నికల కోసం అమలుకు నొచని హామీలు ఇచ్చి బిజెపీ ఏనాడూ ప్రజలను మోసం చేయబోధన్నారు. ఈ దేశం బాగుండాలంటే.. భావి తరాల భవిష్యత్ బాగుండాలంటే.. మోదీ వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలంటే ప్రజలంతా బీజేపీ కి మద్దతుగా నిలవాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మం కాంత్ రెడ్డి మాట్లాడుతూ నర్వా మండలంలో ఉన్న ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేస్తూ ప్రతి ఇంటింటికి తిరిగి సభ్యత్వం చేయించాలని బాధ్యతగా పనిచేయాలని కోరారు. ప్రతి గ్రామంలో కనీసం 250 మందిని సభ్యత్వం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, పగడాకుల శ్రీనివాసు, కొండయ్య, లక్ష్మీ కాంత్ రెడ్డి, రథంగా పాండారెడ్డి, ప్రసన్న, బలరాం రెడ్డి, కర్నే స్వామి, నాగప్ప, లక్ష్మారెడ్డి, జగన్నాథం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లను మంజూరు చేయాలి

### - అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు భగవంతు



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో గత ఇరవై రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడడం వల్ల ఇరవై మట్టి ఇల్లు కూలిపోవడం జరిగింది అని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు భగవంతు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పనులు చేసే ప్రజలు కూలి పనులు దొరకక ఒక పూట తిని ఒక పూట తినకుండగా కాలం గడుపుతూ జీవిస్తున్నారు కానీ ఇంటికి వస్తే ఏదో ఒక మూలకి పండుకుందామంటే వర్షం వచ్చి ఎప్పుడు పడిపోతుందో తెలియదు అంటూ భయం భయంగా నిద్రిస్తున్నారు అని ఇంటి చుట్టుపక్కల గడ్డి విషపు పాములు మధ్యన నిద్రిస్తున్నారు. ఎప్పుడు పాము కాటేస్తదో ఎప్పుడు ఇల్లు పడిపోతారు అంటూ భయంగా జీవిస్తున్నారు కానీ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా ప్రజలకు ఇంకా పక్క ఇల్లు లేవు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూనే వస్తున్నారు కానీ ఈనాటికి పక్కా ఇల్లు లేకపోవడం సిగ్గుచేటు అని గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని మోసం చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు కు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పటికి ఇవ్వలేదు ప్రకటనలకే పరిమితమైందన్నారు. ప్రజలేము వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ ఇల్లు లేకుండా ఈ స్కూల్ దగ్గర పీర్ల మజీద్ గుడిలో ప్లాస్టిక్ కవర్లు కట్టుకొని జీవిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో పడిపోయిన ఇళ్లను సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగప్ప, గోపాల్, బాలరాజు, నారాయణ, లక్ష్మణ్, బాబయ్య,నాగప్ప, అంజప్ప, రాములు, నర్సింలు,ఆశప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి : పిహెచ్సి డా. ఏంజిల్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉప్పేర్ పరిధిలోని అనంతపురం సెంటర్ లో సోమవారం పిహెచ్సి వైద్యాధికారిని డా. ఏంజెల్ గర్భిణీ స్త్రీలను పరీక్షించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య పరిస్థితుల గురించి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ప్రతి గర్భిణీ స్త్రీ కాన్పులను ప్రభుత్వ ఆసుపత్రి లో చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించారు. మొదటిసారి గర్భం దాల్చిన వారు ప్రత్యేకంగా తగినంత పౌష్టికాహారం, ఆరోగ్యంపై తప్పనిసరిగా శ్రద్ధ వహించి తగు సమయంలో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులు జరిగే విధంగా గర్భిణీ స్త్రీలకు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో వర్షాకాల పరిస్థితుల దృష్ట్యా, గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేటట్లు ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, విజయ భాస్కర్, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 సెప్టెంబరు 2024

## వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని సరఫ్ బజార్, పళ్ళ , మొసట్ సుభాష్ రోడ్డు, గొడుగేరి పలు వార్డులలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను వినాయక విగ్రహాన్ని దర్శించుకున్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను పేట ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ని పరామర్శించిన కోన రాజశేఖర్





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి కీ"శే కృష్ణారెడ్డి ఇటీవల మరణించడం జరిగింది. నేడు మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలోని దమగ్న పూర్ గ్రామంలో మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే వారి కుటుంబ న్ బ ్ య ల న ం వ రా వ ం ర్శి ం చి న మేదరిసంఘం రాష్ట్ర నాయకులు జికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోన రాజశేఖర్. వారి వెంట మీడియా మిత్రులు చంద్రశేఖర్.రాజేందర్ గౌడ్ గోపనపల్లి శ్రీనివాసులు. ప్రానిస్టారి వారి వెంట వెంకట్ నరసింహులు బాలకృష్ణ.. అంతకుముందు కోన రాజశేఖర్ వారితో కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి : డి.యస్.పి, యన్.లింగయ్య



**మక్తల్ మేజర్ న్యూస్ :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని డీ.యస్.పి ఎన్ లింగయ్య సూచించారు. మక్తల్ పట్టణ కేంద్రం లోని ఆజాద్ నగర్, గాంధీ చౌక్, షరీఫా మసీద్, నూర్ మజీద్, జామియా మసీదు దగ్గరలోని గణేష్ మండపంతోపాటు మరి కొన్ని ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సోమవారం సాయంత్రం మక్తల్ గణేష్ విగ్రహాల నిమజ్జనం చేసే మినీ ట్యాంక్ బండ్ ను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఆజాద్ నగర్ మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ ను డి.యస్.పి తనిఖీ నిర్వహించారు. అధికారులు రాత్రి సమయంలో నిరంతరం పాయింట్ బుక్కులు తనిఖీ చేస్తూ మండపాల వద్ద వాలంటీర్సులను ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. డీ.యస్.పి తో పాటు మక్తల్ సీఐ చంద్రశేఖర్, యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఉన్నారు.

## జీతం ఇవ్వలేదని పంచాయతీ కార్మికుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన సూరంపల్లి బాలపీరు (57) అనే వ్యక్తి పంచాయతీ కార్యదర్శి జీతం ఇవ్వలేదని పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేశాడు. గ్రామస్తులు సోమవారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని అల్లీపూర్ గ్రామ పంచాయతీలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడిగా బాలపేరు కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. ఏడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురై జీతం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరాడు. జీతం ఇవ్వడం లేదని రెండు నెలల క్రితం విధులకు హాజరు కావడం లేదు. ఈ క్రమంలో తోటి కార్మికులందరికీ జీతాలు చేసి తనకు జీతం చేయకపోవడంతో మనస్థాపానికి గురైన బాలపీరు సోమవారం పంచాయతీ కార్యాలయంలో తనకు జీతం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిన పంచాయతీ కార్యదర్శి ముందే పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేశాడు. గమనించిన తోటి కార్మికులు వెంటనే నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు బందువులు తెలిపారు. బాధితుడికి భార్య బుచ్చమ్మ, కొడుకు, కూతురు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కొత్తకోట కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం (కొత్త కోట), మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచి బోయెజ్, కోఆప్షన్ సభ్యులు , 11వ వార్డు ఇంచార్జ్ జెఎం మిషేక్, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పాపాయి గారి మోహన్ రెడ్డి, సాయిలు యాదవ్, జేసీబీ రాములు, మహేష్ యాదవ్. మధ్యమోని అంజన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి ఘనంగా సన్మానించిన గ్రామస్తులు



**మదనాపురం, మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలోని శంకరమ్మ పేట గ్రామంలో బదిలీపై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయుడు, జలంధర్ రెడ్డి , గ్రామపంచాయతీ సెక్రెటరీ లక్ష్మీనారాయణ లకు మాజీ సర్పంచ్ పద్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ డబ్బా కృష్ణయ్య, ఆయా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులు

### - రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన వివేకానంద హై స్కూల్ విద్యార్థి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని మండల కేంద్రంలో వివేకానంద స్కూల్ విద్యార్థులు క్రీడారంగంలో, విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తున్నరు . ఈ సందర్భంగా స్కూల్ టీచర్స్ మాట్లాడుతూ హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో 14,15 తేదీల్లో జరిగే అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టును ఆదివారం జడ్చర్ల మండలం కొడంగల్ జడ్.పి.హెచ్.ఎస్ మైదానంలో ఎంపిక చేశారు.ఉమ్మడి జిల్లా నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొనగా, వారిలో మన వనపర్తి జిల్లాకు చెందిన ( చిన్నంబావి మండలానికి) చెందిన వివేకానంద హై స్కూల్ విద్యార్థి ఇర్ఫాన్ అలీ ఎంపిక అయినట్లు బోర్డు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వారు పి ఈ టి ఉమా శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ టీ.లింగస్వామి గారు తెలియజేశారు. ఈ సందర్భంగా వివేకానంద స్కూల్లో విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ మరియు టీచర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఆలయాలను దర్శించుకున్న నూతన మార్కెట్ కమిటీ



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం రోజు అలంపూర్ వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీగా నియమింపబడిన కమిటీ అధ్యక్షులు దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, మరియు కమిటీ సభ్యులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ ఈవో పురేందర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకుడు డిండిగల్ ఆనంద్ శర్మ లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులకు మెంబర్లకు ఆలయ ఈవో శాలువతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయాల విశిష్టతల గురించి కమిటీ సభ్యులకు వివరించారు. వీరి వెంట కాంగ్రెస్ యువ నాయకులు నరసింహ, బుచ్చన్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బసవన్న గడ్డ కాలనీలో అన్నదాన కార్యక్రమం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో ని బసవన్న గుడి కాలనీలో ప్రతిష్టించిన మట్టి గణపతి మండపం దగ్గర సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు నవత యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కాలనీలో ప్రతి ఏడాది మట్టి గణపతిని ప్రతిష్టిస్తున్నారు అదేవిధంగా మండల కేంద్రంలో వీధి వీధినా గణనాథులు పూజలు అందుకుంటున్నారు బస్టాండ్ కామన్ గడ్డ హరిజనవాడ పెద్దవడ్డగిరి చిన్నవడగిరి రాంనగర్ తదితర కాలనీలో గణపతులను ప్రతిష్టించి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.

## ఉపాధ్యాయుడు సమాజ మార్గదర్శి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుడు స మా జ ం లో ఉ న్న త ైన విలువలను నేర్పే మార్గదర్శి అని వనపర్తి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం నాయకులు ఉమామహేశ్ సర్వారెడ్డి అన్నారు. స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డ్ గ్రహీత పలుస శంకర్ గౌడ్ ను సోమవారం పెబ్బేరులో జిల్లా కళాకారుల సంఘం పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని తమ జీవిత కాలంలో ఎంతో మందిని తీర్చి దిద్ది జ్ఞానవంతులుగా చేస్తారని, అలా ఉత్తమ సేవలందించిన వారికి మంచి గుర్తింపుతో పాటు అవార్డులు లభిస్తాయని అన్నారు. శంకర్ గౌడ్ విద్యార్థులకు ఉత్తమ బోధన చేయడమే కాక వారిలో నైతిక విలువలను పెంపొందించే దిశలో కృషి చేశారని కొనియాడారు. పలుస శంకర్ గౌడ్ ప్రస్తుతం మండలంలోని యాపర్ల జడ్పీ హైస్కూల్ లో హెచ్ ఎం గా పని చేస్తున్నారు. కళాకారులు శంకర్ గౌడ్ ను శాలువా పూలమాల జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దికోట్ల వెంకటేశ్వర్లు, విజయ్, ఈశ్వర్ రెడ్డి, విష్ణు, శివరాం, వెంకటేశ్వర్లు, బండారు శ్రీనివాస్, బైరోజు చంద్ర శేఖర్,క ళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు త్వరలోనే వేతనాలు చెల్లిస్తాం

### - మున్సిపల్ కమిషనర్ సరస్వతి



**అలంపూర్ మేజర్ న్యూస్:** ఆలంపూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న 22 మంది పారిశుద్ధ కార్మికులకు, అలాగే కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న 16 మంది సిబ్బందికి త్వరలోనే వేతనాలు అందజేస్తున్నామని ఆలంపూర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి తెలిపారు. కార్మికుల వేతనాలపై మున్సిపల్ సిఎండి కమిషనర్ కు, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ కు, నివేదికలు పంపించడం జరిగిందని అధికారుల ఆదేశాల మేరకు బడ్జెట్ మంజూరు అవుతుందని కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తొందరలోనే కార్మికుల అకౌంట్లలో వారి మూడు నెలల వేతనాలు జమ అవుతాయని కమిషనర్ తెలిపారు. ఆలంపూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఎవరు ఆ ధైర్య పడవద్దని రెండు మూడు రోజుల్లో కూడా బడ్జెట్ మంజూరు ఆయన తక్షణమే వారి అకౌంట్లో జీతాలను వేయడం జరుగుతుందని తెలిపారు.

## ఊక చెట్టు వాగును పరిశీలించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలోని ఊక చెట్టు వాగు పై వరద తగ్గడంతో రోడ్డు కొట్టుకుపోవడం వల్ల మదనాపూర్ , ఆత్మకూరు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. స్థానిక నాయకులు సమాచారం ఇవ్వడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో బ్రిడ్జి మరమ్మతులు చేపట్టడం జరిగిందని ఏఈ, డి ఈ దగ్గరుండి పనులను పరిశీలించి మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం టూవీలర్ వెహికల్స్ పోవడానికి వీలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మదనాపురం మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, మాజీ సర్పంచ్ వేమన్న, సత్య శిలా రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ విజయ్, రవీందర్ రెడ్డి, ఎంపీవో ఉషనప్ప, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాల సేకరణ : సీఐటీయూ



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో ,వరదల్లో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు విరాళాలు సేకరిస్తున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి అన్నారు. సోమవారం పలువురి దాతలు ఉదారంగా ముందుకు వచ్చి రూ. 12,500 విరాళాలుగా అందజేశారన్నారు.సర్వస్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజం లో ప్రతిఒక్కరిపై ఉందన్నారు. విరాళాలు ఇచ్చిన దాతలకు సిఐటియూ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. విరాళాల సేకరణలో చంద్ర కాంత్ ,రాజ్ కుమార్ ,వెంకటయ్య జహంగీర్, విష్ణు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి మిత్రుల ఆత్మీయ సత్కారం



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన పట్టణానికి చెందిన విభీషణ్ ను అతని చిన్ననాటి మిత్రులు ఘనంగా సత్కరించారు. మక్తల్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న విభీషణ్ ను మిత్రులందరూ కలిసి ఘనంగా సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన విభీషణ్.. మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు గవినోళ్ల జైపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్, ప్రతాపరెడ్డి, అనిలయ్య, కృష్ణయ్య, ఇతర మిత్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోస్గిలో గణేష్ శోభాయాత్ర నిర్వహించే రూట్ మార్గాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**కోస్గి మేజర్ న్యూస్:** యూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కోస్గిలో వినాయక విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే రూట్ మార్గాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ కోస్గి పోలీసులు రెవెన్యూ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. మొదటగా శివాజీ చౌక్ నుండి, రామాలయం వీధి నుండి మున్సిపల్ ఆఫీస్, మున్నూరు గేరి, సయ్యద్ పహాద్ దర్గా నుండి సజ్జ ఖాన్ పేట్ లోని దండం చెరువు వరకు రూట్ మార్గాన్ని పరిశీలించి అనంతరం దండం చెరువు దగ్గర బారికేట్స్ ఏర్పాటు చేయడం, విగ్రహాలు పెద్దగా ఉంటే క్రేన్ ఏర్పాటు చేయాలని, చెరువు దగ్గర ఎలిమినేషన్ లైటింగ్, రూట్ మార్గంలో రోడ్డు మరమ్మతులు మొదలైనవి రెవెన్యూ , పోలీసులు సంయుక్తంగా దగ్గరుండి చూడాలని తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, సిఐ దస్రు నాయక్, ఎస్సై బాల వెంకటరమణ, కోస్గి మున్సిపల్ చైర్మన్ కొడిగంటి అన్నపూర్ణ హరి, హిందూ ఉత్సవ సంఘాల, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు పెట్రోలింగ్, గణేష్ విగ్రహాల దగ్గర వాలంటీర్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఆదివారం అర్ధరాత్రి గణేష్ విగ్రహాల దగ్గర వాలంటీర్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పట్టణం లో పళ్లాబుర్జ్ ఏరియా, సరప్ బజార్, మెయిన్ చౌక్, సుభాష్ రోడ్, ఓల్డ్ బస్టాండ్, సత్యనారాయణ చౌరస్తా యాదగిరి రోడ్డు లోని గణేష్ విగ్రహాల వద్ద వాలంటీర్లు ఉన్నారా, ఏలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని స్వయంగా పెట్రోలింగ్ నిర్వహించి తనిఖీ చేశారు. సిఐ శివశంకర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఎస్పీ వెంట ఉన్నారు.

### వినాయక విగ్రహం దగ్గర అన్నదానం ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, ఎస్ బి, డిసిఆర్బి డిపిఓ స్టాఫ్, హోం గార్డ్స్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దీవించయ్యా



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వాడవాడలో లంబోధరుడు కొలువుదీరాడు. కున్సి గ్రామంలో శ్రీశ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన గణనాధునికి మూడవ రోజు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. దీవించయ్యా ఉండ్రాలయ్యా అంటు భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకున్ని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భీమ్, కార్తిక్,సాంబశివ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ఇవ్వాలి
## తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు



**అమరచింత, మేజర్ న్యూస్:** భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వరాదని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో సి. రాజు విలేకరులతో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలను కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిమజ్జన ప్రక్రియ పై సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.వినాయక చవితి నుండి 5, 7,9,11వ రోజు నిమజ్జనం జరుగుతాయని, స్థానికంగా ఉన్న నల్ల చెరువు, రంగాపూర్ లో ఎక్కువగా నిమజ్జనం చేస్తారు కాబట్టి రెండు చోట్ల నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి.జి. ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వ్యాపారవేత్తలకు అవసరమైన అనుమతులను టి.జి. ఐపాస్ ద్వారా త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ఇన్చార్జి మేనేజర్ రఘునాథ్ వివరిస్తూ... జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు 22 దరఖాస్తులు వచ్చాయని వాటి స్థాపనకు అవసరమైన అనుమతులు వివిధ శాఖల ద్వారా 14 రోజుల్లో టి.జి. ఐ పాస్ ద్వారా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల అనుమతులకు ఆయా శాఖల బాధ్యతలను గుర్తు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైన్స్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన అనుమతులు సకాలంలో ఇవ్వాలని సూచించారు.అనంతరం ఆయా సంక్షేమ శాఖల ద్వారా స్వయం ఉపాధికి రుణాలు పొంది సబ్సిడీ పొందుటకు అర్హులైన 20 మంది లబ్ధిదారులకు టి ప్రైడ్ ద్వారా సబ్సిడీ విడుదల చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదన కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జీఎం ఇండస్ట్రీస్ ఇన్చార్జి అధికారి రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూజలందుకుంటున్న గణనాథులు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండలంలో వివిధ గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన గణనాథులకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహిస్తున్నారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని రాణా ప్రతాప్ నగర్, సంతోష్ నగర్, జగన్ వాడ, వాల్మీకి తిరుమల వీధి, మహంకాల వీధి, సుభాష్ నగర్, పలు వీధులలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు నెలకొల్పిన వినాయక మండపాలలో భక్తులు పూజలను నిర్వహించారు. పట్టణంలోని రాణా ప్రతాప్ నగర్ లో కొంగరి వెంకటస్వామి దంపతులు గత 14 సంవత్సరాలుగా వినాయక విగ్రహానికి పూజలను నిర్వహిస్తూ భక్తులకు అన్నదాన ప్రసాదం కావిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంగరి వంశీ, కొంగరి భాస్కర్, మేడం కృష్ణయ్య, సాక బాలరాజు, రమేష్, నిర్వాహకులు పాల్గొన్నారు.

### సిజనల్ వ్యాధులపట్ల నిర్లక్ష్యం వహించరాదు : డాక్టర్ హేమవర్ధన్



**పీపనగండ్ల. మేజర్ న్యూస్:** వర్షాకాలంలో సంభవించే జ్వరాలను. ఇతర సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలి అని డాక్టర్ హేమవర్ధన్ ప్రజలకు సూచించారు. సోమవారం మండలంలోని కోర్లకుంట. బొల్లారం గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో జ్వర పిడితుల రక్తానమూనాలను సేకరించి పరీక్షించి మలేరియా. డెంగ్యూ. టైఫాయిడ్ జ్వరాలను గుర్తించారు. మొత్తంగా సిజనల్ జ్వరాలని నిర్ధారణ చేసి మందులను అందజేశారు. వర్షాకాలంలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకొని ఇండ్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మురుగునీటి నిల్వలను గ్రామ పంచాయతీ సిబ్బంది చూసి నిత్యం శానిటేషన్ చేయడం ద్వారా దోమలను నియంత్రించవచ్చాన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్. పంచాయతీ కార్యదర్శి రాము. ఎఎన్ఎంలు గీత. మల్లీశ్వరి. ఆశవర్కర్ మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్స్ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఇంటర్ మీడియట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా గోపాల్ పేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య , సెక్రెటరి గా వనపర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి , ఉపాధ్యక్షులుగా కొత్తకోట ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్ , జాయింట్ సెక్రెటరిగా పెబ్బేర్ ప్రిన్సిపాల్ బద్రసేన్ , ట్రెజరర్ గా ఖిలాఘన పూర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్,లేడీ సెక్రెటరీ గా వనపర్తి ఉర్దూ మీడియం కళాశాల ప్రిన్సిపాల్ హైమావతి , ఈసీ మెంబర్ గా వనపర్తి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అనంతరం సభ్యులు అందరు సంఘం అభ్యున్నతి కొరకు కృషి చేస్తూ , సభ్యుల శ్రేయస్సు కొరకు పాటుపడుతామని ప్రమాణ స్వీకారం చేశారు.

## పూజలందుకొంటున్న గణనాథులు



**పీపనగండ్ల. మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కొలువు దిరిన గణనాథులను ప్రజలు దర్శించుకోని భక్తితో మేలుగుతున్నారు. సోమవారం పీపనగండ్ల బిసి కాలనీలో శ్రీ ఆంజనేయ యూత్. బీసీకాలనీ యువకులు ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర రోజువారీ పూజ కార్యక్రమాలు జరుగుతుండడంతో భక్తులతో మండపాలు కళకళలాడుతున్నాయి. స్థానిక పిఎచ్ సి దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుని దగ్గర డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్. సూపర్ వైజర్ కళమ్మ. డిఈఓ. రాఘవేంద్ర. జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు. సిబ్బంది దయాకర్. లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి

**బిజినపల్లి మేజర్ న్యూస్ :** స్తెలంగాణ వైతాళికుడు కాళోజి అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి కొనియాడారు సోమవారం మండల పరిధిలోని ఖానాపూర్ గంగారం పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని కాళోజి నారాయణరావు 110 జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ ఉపాధ్యాయులు రత్న శేఖర్ ,రాజప్ప, అశోక్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి ,ఇందుమతి ,ఊర్మిళ, రఘువీర్, వెంకట నరసమ్మ సునీత శ్రీనివాసులు కిరణ్ మై అరుణకుమారి శాంతమ్మ స్నేహలత విద్యార్థులు పాల్గొన్నారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా కవి, నిజాం ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేసిన కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో సిద్ధార్థ మోడల్ స్కూల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం శివ ప్రసాద్, పాఠశాల డైరెక్టర్ ఏం సువర్ణ తదితరులు మాట్లాడుతూ తెలంగాణకు, తెలంగాణ భాషకు, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**లింగాల,మేజర్ న్యూస్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల కోసం పరితపించిన మహెూన్నత వ్యక్తి కాళోజీ నారాయణ రావు జీవితం చిరస్మణీయమని గెజిటెడ్ హెడ్మాస్టా రు బషీర్ అహ్మద్ అన్నారు. సోమ వారం కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపు కున్నారు. కాళోజీ చిత్రపటానికి పలుపురు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, శంకరయ్య, పురుషోత్తం, నరసింహ, శేఖర్, యాదమ్మ, మహేశ్వరి, సుజాత, శశికళ, కవితారాణి, రామచంద్రం, ధరంసింగ్, వసంత్ కుమార్ యాదవ్, షమీం,ఫర్హాన, రహీమ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ భాష దినోత్సవం, కాళోజీ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రామిరెడ్డి ,లెక్చరర్స్ కాళోజీ నారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని , ఇంగ్లీష్ వ్యామోహంలో పడి తెలుగు మరచి పోవద్దన్నారు. గ్రాంధిక భాషకు స్వస్తి పలికి వ్యవహారిక భాషలో ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా భాష ఉండాలని అందుకోసం కాళోజీ నారాయణ రావు చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోని తెలుగుని కాపాడుకుందామన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మల్లేష్, రాజేష్ ,భీమేష్, రమకాంత్, బాల్ రాజ్, శ్రీనివాస్ , మల్లికార్జున్, జుబేర్ , మహబూబ్ అలీ, బిల్కీస్ మేడం, లక్ష్మయ్య, నర్సిములు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్ :** తన జీవితాన్ని తెలంగాణ కు అంకితం చేసిన గొప్ప త్యాగ శీలి ప్రజాకవి కాళోజి నారాయణ అని విద్యుత్ శాఖ ఎస్ ఈ వి రమేష్ అన్నారు.సోమవారం "కాళోజి నారాయణ రావు" జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ విద్యుత్ భవన్ ఎదురుగా ఆ శాఖ ఉద్యోగులతో కలిసి కాళోజి నారాయణ రావు చిత్ర పటానికి అయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఏఓ బీచుపల్లి, డీ ఈ సుబ్బారావు, ఏ ఓ గోపిక్రిష్ణ,ఏఏ ఓ గంగాధర్ ఏ ఈ వెంకట్ నారాయణ అధికారులు, ఉద్యోగులు, ట్రేడ్ యూనియన్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో ప్రజాకవి పద్మ విభూషణ్ కాళోజీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకొన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నెమ్మికంటి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మికంటి సంధ్యారాణి కాళోజి తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచినటువంటి కవిత్వాన్ని అతని యొక్క సాహిత్య జీవితాన్ని గుర్చి తెలిపారు. ఈ















కార్యక్రమంలో తెలుగు శాఖ లెక్చరర్ డాక్టర్ జె తిరుపతయ్య మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కాళోజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ఎంవీఎస్ డిగ్రీ , పీజీ కళాశాల(అటానమస్), మహబూబ్ నగర్ లో సెప్టెంబర్ 9 తేదీన కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం తెలంగాణ భాష దినోత్సవ కార్యక్రమం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు తెలుగు విభాగం అధ్యక్షులు డా. కె కృష్ణమూర్తి ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమ ప్రారంభంలో కాళోజి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం డా. కె కృష్ణమూర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ భాషకు, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా విశ్లేషించారు. సుభాషిని మేడం తెలంగాణ వ్యవహారంలో ఉన్న భాషను పేర్కొన్నారు. డా. బి. స్వరూప తెలంగాణ గొప్పతనం గురించి ప్రసంగించి, పాట కూడా పాడారు. బి. స్వప్న తెలంగాణలో ఉన్న ప్రముఖమైన కవులను పేర్కొన్నారు. డా. కె రాఘవేందర్, బి. మారెప్ప, ఈ. జనార్ధన్ లు వేదికను ఉద్దేశించి మాట్లాడారు. సుభాషిణి తెలంగాణ వ్యవహారంలో ఉన్న పదాల అర్థాలను విద్యార్థులను అడిగి, సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. సుదీర్ఘమైన ఈ కాళోజీ జయంతి కార్యక్రమాన్ని అధ్యాపకులు, విద్యార్థులు విజయవంతం చేశారు.

**అమరచింత, మేజర్‌న్యూస్:** ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు యొక్క జయంతిని సోమవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్పర్సన్ వి. మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్. గోపి, కమిషనర్ నూరుల్ నజీబ్, మేనేజర్ యూసుఫ్ లు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మంగమ్మ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ప్రజల్ని చైతన్యవంతులను చేస్తూ కాలోజి నారాయణరావు విశేష కృషి చేశారని కొనియాడారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని ఈమె అన్నారు. కాళోజీ నారాయణరావు యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం (కొత్తకోట), మేజర్‌న్యూస్:** కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పోగాకు సుఖే షిని విశ్వేశ్వర్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ మాట్లాడుతూ....అన్నం రాశులు ఒక చోట, ఆకలి మంటలు మరో చోట అంటూ.. అన్యాయాన్ని ఎదిరించే వాడే.. నాకు ఆరాధ్య దైవం అని ప్రపంచానికి చాటి చెప్పిన కాళోజి రచనలు మనకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చీర్ల నాగన్న సాగర్, తిరుపతయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ వైతాళికుడు కాళోజి 110వ జయంతిని మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజచారి , కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, గంధం నాగరాజు ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యుడు, మండ్ల దేవన్న నాయుడు తెలంగాణ వాల్మీకి సేవా సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ , ప్రజా గాయకుడు బాలేమియ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తగవుల వెంకటస్వామి, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షుడు జానంపేట రాములు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి , నాయకులు మురళీధర చారి, రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** కాలాన్ని ఆయుధంగా మార్చి తన రచనల ద్వారా ప్రజలను చైతన్యం కల్పించిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 110 వ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీనీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగా రావు, ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్ లో సోమవారం కాళోజి జయంతిని ఘనంగా జరుపుకున్నారు బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని కాలోజీ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ లు చౌహన్ , శ్రీనివాసరావు మరియు ఆర్ఐ లు రాజారావు , గోపాల్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా పట్ల నిర్లక్ష్యం

### - టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



**ఐజ మేజర్ న్యూస్:** ఐదు రోజుల నుంచి నీళ్లు లేక విద్యార్థులు బట్టలు ఉతుకోవడానికి కూడా లేక తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నారని టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. సోమవారం రోజు ఆయన కేజీబీవీ పాఠశాలను సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ, అదేవిధంగా బాత్రూంలో ఉన్న ట్యాప్ లలో నీళ్ళు రావడం లేదని మరియు బకెట్లలో నీళ్లు తీసుకొని పోవాలని విద్యార్థులు ఆపోతున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్ ,జిల్లా అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని మడిపడ్డారు. విద్య పైన ఇప్పుడున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించడం దురదృష్టకరం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు నీటి వసతి కల్పించాలని మరియు అదే విధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎం పి హెచ్ డబ్ల్యు లో ఒక్క ఫ్యాకల్టీ ఉండడం వల్ల మిగతా సబ్జెక్టులకు చాలా ఇబ్బంది కరంగా ఉందని వాళ్ళకి విద్య అందడం లేదన్నారు. అదేవిధంగా సిఇసి గ్రూపులో కూడా ఇద్దరే ఫ్యాకల్టీ ఉన్నారని. తక్షణమే తాత్కాలిక ఫ్యాకల్టీ ని నియమించాలన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి నాయకులు రాజు, మత్తాలి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీల వితరణ



**అలంపూర్ మేజర్ న్యూస్:** 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలకు 1982 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గురుదేవ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ నందు కుమార్ , దేవేందర్ , ఫోటో స్టూడియో మద్దిలేటి లు 6 కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులకు సోమవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాఠశాలలో చదవడం మేము చేసుకున్న పూర్వజన్మ సుఖఫలమన్నారు. ప్రస్తుతం పాఠశాల శిథిలావస్థలో ఉన్నదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ, పాఠశాల పై దృష్టి పెట్టి నూతన గదులను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రత్యేక వసతులను కల్పించాలన్నారు.పాఠశాలకు పూర్వ విద్యార్థులు కుర్చీలను వితరణ చేయడం అర్షించదగ్గ విషయమని తోటి పూర్వ విద్యార్థులు వారిని అభినందించారు.

### ఎమ్మెల్యే. జిఎంఆర్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి తండ్రి, స్వర్గీయ. జి. కృష్ణారెడ్డి ఇటీవల మరణించడంతో ఎమ్మెల్యే జియంఆర్ నివాసంలో కలిసి స్వర్గీయ. కృష్ణా రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, జియంఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గని నర్సింములు బీజేపీ పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి కోటేశ్వర్ రెడ్డి మాధవ్ కొమ్ము భారత్ భూషణ్ శ్రీనివాస్ మాధవరెడ్డి దేవన్నసాగర్ వాకిటి రాజమౌళి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూల అలీ మృతి అత్యంత బాధాకరం..

### సోషల్ మీడియాలో స్నేహితుల ఘన నివాళి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పూల వ్యాపారం చేసే అలీ మృతి అత్యంత బాధాకరమని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అతని స్నేహితులు పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా... అందరి స్నేహితులతో కలుపుగోలుగా ఉంటూ... గ్రామ ప్రజలతో మంచి పేరు.. ప్రఖ్యాతలు సంపాదించుకున్న అలీ మృతి జీర్ణించుకోలేనిదని సోషల్ మీడియా వేదికగా పలు గ్రూపుల్లో అలీ చిత్రపటాన్ని పోస్ట్ చేసి ఘన నివాళులు అర్పించారు. గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అలీ... హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ విజయవంతమైనా... చివరికి మృత్యువు వెంటాడిందని.. తమతో కలుపుకోలుగా ఉంటున్న అలీ అకాల మరణం తమను కలిచి వేసిందన్నారు. అతని పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని... స్నేహితులతో పాటు రాజాపూర్ గ్రామ ప్రజలు.. ఆ భగవంతున్ని వేడుకుంటున్నామన్నారు.

## నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలి

### - జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన జోగుళాంబ జోన్ డి. ఐ.జి ఎల్. ఎస్. చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రెండు రోజుల క్రితం దళిత కులానికి ఇద్దరు మైనర్ బాలికలు కిడ్నాప్, అత్యాచారానికి గురైన కేసులో, పరిశోధనను ఎటువంటి లోపాలు లేకుండా, సమగ్రముగా నిర్వహించి, తగు సాక్ష్యదారాలను సేకరించి, నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులకు త్వరగా శిక్ష పడే వరకు కేసును పర్యవేక్షించాలని డి.ఐ.జి ఎల్. ఎస్ చౌహాన్, పరిశోధన అధికారి అయిన సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి సూచనలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన డి. ఐ. జి జిల్లా లో పోలీస్ అధికారులతో కేసు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 6న జరిగిన లైంగిక అత్యాచారము కేసును సమీక్షించినారు. ఈ కేసులో ఇప్పటి వరకు జరిగిన పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు.. డి ఐ జి కి వివరించారు. ఈ నెల 9న గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సి ఎస్టీ అట్రాసిటీలతో కూడిన ఒక రేప్ మరియు పోక్సో కేసు నమోదైనది, ఇందులో ఇద్దరు యువకులు (ఒక జువెనైల్‌తో సహా) గద్వాల పట్టణంలో ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు మైనర్ బాలికలను వారి గ్రామ పొలిమేరల నుండి మోటార్ సైకిల్‌పై కిడ్నాప్ చేసిన తర్వాత పట్టణ శివారులోని ఒక గదిలో బంధించి అత్యాచారానికి పాల్పడ్డారని, అలాగే మరుసటి రోజు వారు మరో నలుగురితో కలిసి గ్రామంలో సంచరించి బాధితుల తల్లిదండ్రుల ను తీవ్ర భయాందోళనకు గురి చేశారని అందుకు సంబంధించి గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదూ చేయబడినది. ఈ సందర్భంగా డి. ఐ. జి మాట్లాడుతూ.. కేసు యొక్క సున్నితత్వం, తీవ్రత దృష్ట్యా కేసును సూక్ష్మంగా పర్యవేక్షించాలని, పకడ్బందీగా లోతైన దర్యాప్తు కోసం, విజయవంతమైన ప్రాసిక్యూషన్‌ను నిర్ధారిస్తూ, వేధింపులకు పాల్పడిన వారికి వీలైనంత త్వరగా శిక్ష విధించుటకు, కేసు దర్యాప్తు అధికారి శ్రీ కె.సత్యనారాయణకు పలు సూచనలు, ఉత్తర్వులు ఇచ్చినారు. ఈ కేసులో నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వం చెయ్యాలని ఎస్పీకి సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సరైన విచారణ జరిపి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్/పోక్సో కోర్టు ద్వారా సత్వర న్యాయ విచారణ జరిపించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేనేజ్‌మెంట్, జిల్లా పరిపాలన, ఎన్జీవో లను భాగ్యసామ్యులను చేయాలన్నారు. ఇటువంటి దురాగతాలకు పాల్పడిన నిందితులను వదిలే ప్రసక్తి లేదని, ప్రజలకు విశ్వాసము కల్గించడము, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేసి, అటువంటి నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షల యొక్క తీవ్రత ద్వారా వారి గుండెల్లో గుబులు పుట్టించాలన్నారు. ఈ కేసులో ఏ-1)వడ్డె తిరుమలేష్ తండ్రి జయన్న, బిజ్వరం గ్రామం, మల్దకల్ మండలం( ప్రస్తుతం రాజీవ్ గృహ కల్ప, బిడి కాలని,గద్వాల), సిసిఎల్: పిల్లి రంజిత్ కుమార్ తండ్రి: బొజ్జన్న, దౌదర్ పల్లి, (ఏ-1, సిసిఎల్ బాధిత మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్నారు) ఏ-2) కోరి గోపాల్ తండ్రి కోరి కృష్ణ వయస్సు:22 సంవత్సరాలు, దౌదర్ పల్లి. ఏ-3) తెలుగు నరేష్ తండ్రి లేట్ తెలుగు శ్రీను, 2వ రైల్వే గేట్, గద్వాల్. ఏ-4) కమ్మరి నరసింహ / నిక్కీ తండ్రి కృష్ణ, శేరెల్లి వీది, గద్వాల. ఏ-5)వడ్ల అభిషేక్ తండ్రి వెంకటేష్, భవానీ నగర్ గద్వాల నిందితులుగా ఉన్నారన్నారు.

## ఘనంగా భగవాన్ బలరాం జయంతి ఉత్సాహం.

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం నందు రైతులు భగవాన్ బలరాం జయంతి ఉత్సాహం సోమవారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట జిల్లా అన్ని మండలాల నుండి రైతులు బలరాముని జయంతి ఉత్సవానికి పాల్గొని తిలకించారు. రైతు దినోత్సవం భాగంగా ముఖ్య అతిథిగా శాసన సభ్యురాలు డా. చిట్టెం పర్ణిక రెడ్డి విద్యుత్తు ఎస్సి ప్రభాకర్ రావు. వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మార్కెటింగ్ సూపర్డెంట్ లక్ష్మణ్ మున్సిపల్ నగర పాలక చైర్మన్ భర్త గందే చంద్రకాంత్ మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణు గోపాల్ హాజరు అయ్యారు. మొట్టమొదట బలరాముని పూజ, నాగలి పూజా గంగా పూజ గోమాత పూజ భూమాత పూజ భారత్ మాత పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భారతీయ కిసాన్ సంఘ్ వారు పటిష్టంగా ఉండి రైతాంగ నిస్వార్థంగా సేవలకు పాల్పడుతున్న గొప్ప మనసున్న వారని కొనియాడినారు. భారతీయ కిసాన్ సంఘ్‌కు జిల్లా కార్యదర్శి ఆనంద్ రెడ్డి సేవలు విశేషం అని చెప్పడం జరిగింది. జోనల్ కార్యదర్శి వెంకోబ బలరామ చరిత్రను చెప్పి కార్యక్రమాన్ని ముగించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్ ఆర్ఎస్ఎస్ నాయకులు, అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నాయకులు కాకర్ల భీమయ్య పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప అదేవిధంగా రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి కోశాధికారులు జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు రాజకీయ నాయకులు దాదాపు రెండు వందల మంది రైతులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఆస్పత్రిలో పలు వార్డులను సందర్శించిన.. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య కిరణ్మై



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రిలో సోమవారం ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్య కిరణ్మై పలు వార్డులను సందర్శించారు. ఎల్డర్ లీకేర్ లో 60 సంవత్సరములు పైబడిన వారికి ఫిజియోథెరపీ ఉచితంగా అందించబడునని, ఎన్సిడి క్లినిక్ లో బీపీ షుగర్ వారికి ఫాలో అప్ కేసులను పరీక్షించబడునని, మెంటల్ హెల్త్, మానసిక సమస్యలు ఉన్నవారిని పరీక్షించబడునని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షించిన మహిళలను జిల్లా ఆసుపత్రిలో స్క్రీనింగ్ నిర్వహించబడునని, మహిళలకు సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కూడా నిర్వహిస్తున్నారని, పాలియేటివ్ కేర్ లో క్యాన్సర్ కేసులు, బెడ్ రీడన్, మిగతా కేసులను అడ్మిట్ చేసుకొని ట్రీట్మెంట్ ఇస్తారని తెలిపారు. ఈ వసతులను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పి శ్రీనివాసులు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** సాధన తనిఖీలు భాగంగా అమ్రాబాద్ పోలీస్ స్టేషన్ను అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు గారు సోమవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు అదేవిధంగా వాహనాలపై అధిక ప్యాసింజర్ ను ఎక్కించుకోవడం ప్రమాదల గురికాకుండా మైనర్లు నడపకుండా ప్రజలు తమకు సహకరించాలని కోరారు అదేవిధంగా గణేష్ నిమజ్జనం పై సిబ్బంది ప్రత్యేక దృష్టి సాధించాలని నిమజ్జనంలో ఇలాంటి ఆటంకాలు ప్రమాదాలు జరగకుండా అవగాహనతో పాటు తగు చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సర్కిల్ సిఐ శంకర్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతికి పూజలు చేసిన జిల్లా కలెక్టర్..!!



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతిష్టించిన మట్టి వినాయక ప్రతిమకు సోమవారం జిల్లా పరిపాలనాధికారి సిక్తా పట్నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుడి మంత్రోచ్చరణలతో అర్చన చేయించి ఆశీర్వచనాలు అందుకున్నారు. మట్టి గణపతికి మహా మంగళహారతినిచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో పాటు ప్రజావాణికి వచ్చిన అర్జీదారులందరికీ కలెక్టర్ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీఓ మధుమోహన్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డిపిఓ కృష్ణ, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, పిఎస్ బాలరాజ్, ఏడి సర్వే ల్యాండ్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండకింది మాధవరెడ్డి



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన కొండకింది మాధవరెడ్డి ఎన్నిక కావడం పట్ల రెడ్డి జాగృతి నాయకులు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండకింది మాధవరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలోని అనేకమంది పేదలుగా జీవనం సాగిస్తూ అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని వారి సమస్యలను పరిష్కరించేందుకు రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బస్టాండ్ లేక ప్రయాణికులకు

## - తీవ్ర ఇబ్బందులు సీసీ కుంటలో ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ప్రజలు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాల నుండి వేచి చూస్తున్న ప్రజలకు బస్టాండ్ నిర్మాణం జరుగుతుందన్న కల నెరవేయడం లేదు. ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్నా బస్టాండ్ నిర్మాణం చేపట్టడం లేదు స్థానిక ఎన్నికలప్పుడే మాత్రమే ప్రచారంలోకి తీసుకొస్తున్నారు తప్ప ఆ తర్వాత పలు కారణాలు చూపుతూ బస్టాండ్ నిర్మాణం జాప్యం చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తులకు బస్టాండ్ లేక వాన కాలంలో ప్రయాణించే ప్రయాణికులు ఎక్కడ కి వెళ్లి నిల్చోవాలో తెలియక తడిసి ముద్ద అయిపోతున్నారు. ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక నిల్చోడానికి చుట్టుపక్కల ఉన్న పండ్ల బండ్ల వద్ద షాపుల వద్ద నీడ కోసం వెతుక్కుంటున్నారు. బస్సుల కోసం గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తుందని, కనీసం 5 నిమిషాలు ఎక్కడ కూర్చోలో తెలియక మండల కేంద్రానికి వచ్చి ప్రయాణించాలంటనే జనాలు వణికిపోతున్నారు. ప్రతినిత్యం వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి జిల్లా కేంద్రాలకు, పట్టణాలకు, చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాలంటే బస్సులు, వాహనాల కోసం గంటల తరబడి నిల్చో లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలయోగక్షేమాలు, అవసరాలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి బస్టాండ్ లేదా బస్ షెల్టర్ అన్నా నిర్మాణం చేస్తే మండల ప్రజలకు ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయం లతోపాటు బస్సు ప్రయాణానికి వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు మూత్రశాలలు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మహిళలు మాత్రం వారి బాధలు వర్ణనాతీతం ఇప్పటికైనా ప్రభుత్వం మండల కేంద్రంలో అనువైన స్థలంలో మూత్రశాలల ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీల ఎంపిక, నివేదిక పంపాలన్న జిల్లా కలెక్టర్



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికలో 9 కేటగిరీ సూచనలు పాటించి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ పంచాయతీ అవార్డ్స్ పై మాట్లాడుతూ ప్రతి మూడు గ్రామపంచాయతీలు మంగళవారం సాయంత్రం లోపు నివేదిక పూర్తి చేసి పంపాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో తొమ్మిది అంశాలకు సంబంధించిన ఫలితాలను బట్టి ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. పోవేర్టీ ఫ్రీ అండ్ ఎన్హాన్స్ లైవ్లీ హుడ్ పంచాయతీ పోవేర్టీ ఫ్రీ అండ్ ఎన్హాన్స్ లైవ్ లిహుడ్ పంచాయతీ. అనంతరం కాడ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గారిమా నరుల, డి.ఆర్.డి.ఎ. మొఘులాప్ప అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొందరి ఉపాధ్యాయుల వల్ల ప్రాథమిక విద్య నిర్వీర్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో మరింత నాణ్యమైన విద్యను అందించే దిశగా కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందుకెళుంటే కొంతమంది ఉపాధ్యాయుల నిర్లక్ష్యం అలసత్వం కారణంగా గ్రామీణ ప్రాథమిక విద్యాలక్ష్యాలు నెరవేరక పోగా, ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది ఇందుకు నిదర్శనం మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలోని దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఉదయం 8.30 నిమిషాలకు సందర్శించగా 9.15 నిమిషాలకు ఒక ఉపాధ్యాయుడు రావడం జరిగింది వచ్చిరాగానే పాఠశాల బయట ఇతర కార్యక్రమంలో నిమగ్నమై పాఠశాలలోకి 10 గంటలకు వెళ్లడం జరిగింది మరొక ఉపాధ్యాయుడు సెలవులో ఉన్నారట ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే ఉపాధ్యాయులు వచ్చినప్పుడే విద్యార్థులు వెళ్లి చదువుకోవాలి తప్ప ఆ పాఠశాలలో గంటమోగదు ప్రార్థన జరగదు దీనిపై ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై కాంప్లెక్స్ జిహెచ్ఎం దశరథ్ నాయక్ ను వివరణ కోరగా దొడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఇప్పటికే చాలాసార్లు మందలించడం జరిగిందని ఈ విషయంపై కూడా రేపు పాఠశాలను సందర్శించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

# నార్లాపూర్ జలాశయ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

## - సాగు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

## - సానుకూలంగా స్పందించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** పాలమూర్ రంగా రెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మించిన.. నార్లపూర్ రిజర్వాయర్ లో ముంపుకు గురై, భూమి ఇళ్లు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ సోమవారంనీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఎర్రమంజిల్ లోని జలసౌధలో నిర్వాసితులతో.. ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వారి సమస్యలను జూపల్లి వివరించారు. బోడబండా తండా గ్రామపంచాయతీ పరిధిలోని సున్నపు తండా, దూల్యనాయక్ తండా, అంజనగిరి తండా, వడ్డె గుడిసెలు గ్రామాలకు చెందిన 117 మంది నిర్వాసితులకు జీవో నం. 123 ప్రకారం కాకుండా జీవో నం.120 ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. వేర్వేరు జీవోలతో పరిహారం చెల్లించడం నిర్వాసితులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో ఉన్న ఎల్లూర్, నార్లాపూర్ గ్రామాల నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినప్పటికీ వారికి పరిహారం చెల్లించలేదని, పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నార్లాపూర్ జలాశయ నిర్వాసితులకు ఎల్లూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 622, 623లో ఆర్ అండ్ ప్యాకేజీలో భాగంగా కాలనీ ఏర్పాటు చేయడానికి గతంలో నోటిఫై చేయగా, గత ప్రభుత్వం వీరికి సర్వే నంబర్ 371- 376కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలనీని మార్చారని, అయితే దీన్ని గతంలో మాదిరిగానే సర్వే నంబర్ 622, 623 కు ఆర్ అండ్ ప్యాకేజీని మార్చాలని కోరారు. బోడబండా తండాలో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలను సురక్షిత ప్రాంతానికి తరలించి, ఇతర నిర్వాసితుల మాదిరిగానే వీరికి పునరావాస ప్యాకేజీని వర్తింపజేయాలన్నారు. బొల్లారం అటవీ భూముల్లో నివాసం ఉంటున్న శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్వాసితులకు అక్కడే ఇళ్ల స్థలాల హక్కులు కల్పించాలని, అటవీ శాఖకు ప్రత్యామ్నాయంగా వేరే చోట భూమి కేటాయించేలా చూడాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలు ఆధైర్యపడొద్దని, నిర్వాసితులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయాన్ని త్వరగా అందించే విధంగా తన వంతు కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని.. నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీ పాటిల్ ప్రశాంత్ జీవన్ ను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో మాజీ జడ్పీటీసీ హనుమంత నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘుపతిరావు, మాజీ ఎంపీటీసీ రామన్ గౌడ్, మాజీ సర్పంచ్ రాము నాయక్, మాజీ ఎంపీటీసీ నక్క వెంకటస్వామి, బాలయ్య, స్వామి, వెంకటస్వామి, బిచ్చిరెడ్డి, సీతారాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ట్యాంక్ బండ్ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి : జిల్లా కలెక్టర్



**మహబూబ్‌నగర్,మేజర్ న్యూస్:** సోమవారం రాత్రికి లేదా మంగళవారం ఉదయం కొత్తచెరువు పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ట్యాంకుబండు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమృతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు ఆదేశించారు. సోమవారం ఆమె మినీ ట్యాంక్బండ్ పరిసర లోతట్టు ప్రాంతాలైన రామయ్య భౌలీ, బికే రెడ్డి కాలనీ, శివశక్తి నగర్ తదితర కాలనీలను సందర్శించారు. ముఖ్యంగా ట్యాంక్బండ్ లోకి పెద్ద ఎత్తున వరద నీరు వస్తున్నందున ఎప్పుడైనా ట్యాంక్బండ్ నిండే అవకాశం ఉందని, అందువల్ల లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను అప్రమత్తం చేయాలని, చెరువు నీరు ఆలుగు పారి కిందికి వెళ్లే సమయంలో కింది వైపు ఉన్న కాలనీల ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రంలోకి తరలించే విధంగా ముందుగానే ఫంక్షన్ హాల్ వంటివి సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు. కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ ఛానల్ లను, రామయ్య బౌలి అలుగు ను ఆమె పరిశీలించారు. శివశక్తి నగర్ లో పురోగతిలో ఉన్న మున్సిపల్ పనులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్ డి ఓ నవీన్, ఇరిగేషన్ డిఇ మనోహర్, అర్బన్ తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# వెల్టూరు గోపాల సముద్రం నీటి మునకలో 30 ఎకరాలు

## - మద్దిగట్ల రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## - పరిహారం మంజూరు చేసే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** వెల్టూరు గోపాల సముద్రం కట్ట ఎత్తు పెంచడంతో మద్దిగట్ల గ్రామానికి చెందిన రైతుల పొలాలు 30 ఎకరాలు నీట మునిగాయి. ఈ విషయమై ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి గ్రామ రైతులు తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన మద్దిగట్ల లో ముంపుకు గురైన పంట పొలాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ మద్దిగట్ల రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని , ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించి రైతులను ఆదుకునే విధంగా ఎఫ్‌టీఎల్‌లో ముంపుకు గురైన వ్యవసాయ పొలాలను , నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మద్దిగట్ల మాజీ సర్పంచ్ పుట్టమోని నారాయణ, మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్, నాగన్న యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శివరాజు, తదితరులు ఉన్నారు.

# అమ్రాబాద్ మండల కేంద్రంలో కబ్జాకు గురవుతున్న కుంటలు, చెరువులు



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో కాద్యాలకు గురి అవుతున్న లోకేశ్వరం చెరువు అబ్బాస్ కుంట ఎర్రగుంట ఇవి కబ్జాలకు గురవుతున్నాయి దీనిని అధికారులు గుర్తించి ఎవరైతే కబ్జా చేశారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈరోజు అమ్రాబాద్ మండల తాసిల్దార్ ఎస్కే రాచిఫ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది గ్రామ పెద్దలు ఎలిజాల కృష్ణయ్య గంగిశెట్టి నాగరాజు పోలా సత్యనారాయణ గోలి రాజు తిప్పర్తి శ్రీనివాసులు నోమల శంకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరహరి మజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమలయ్య పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :** హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
**గద్వాల జిల్లా :** ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
**నారాయణపేట జిల్లా :** నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757